

# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY



ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
ఆవుల విజయభాస్కర రెడ్డి
ఆళ్లగడ్డ
9440232308,9494498787



PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి గురువారం 23-04-2026 సంపుటి : 07 సంచిక 323 పేజీలు : 8 వెల : రూ 3-00


# అమరావతి పనులకు వేగంగ ఇసుక, కంకర

## నిబంధనలు సులభతరం చేస్తూ గనుల శాఖ ఉత్తర్వులు



అమరావతి, ఏప్రిల్ 21: ఏమాత్రం జాప్యం లేకుండా రాజధాని అమరావతి పనులు పరుగులు పెట్టించడానికి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నిర్మాణాల కోసం ఉపయోగించే ఇసుక, కంకర, ఎర్రమట్టి తదితర ఖనిజాల సరఫరాకు పాలనాపరమైన అనుమతులు వేగంగా అందించాలని సర్కారు ఆదేశాలు జారీ చేసింది. నిర్మాణ సంస్థలు ఆ ఖనిజాల తవ్వకం, సరఫరా కోసం దరఖాస్తుచేసిన తర్వాత గరిష్ఠంగా వారం రోజుల్లోనే అన్ని రకాల అనుమతులు ఇచ్చేలా నిబంధనలను సులభతరం చేస్తూ గనుల శాఖ ముఖ్యకార్యదర్శి ముఖేశ్‌కుమార్ మీనా మంగళవారం ఉత్తర్వులు (జీఓ 84) జారీ చేశారు. గతంలో అంటే 2016-17లో ఖనిజాల అనుమతుల కోసం నిర్దేశించిన గడువు చాలా ఎక్కువగా ఉంది. ఇప్పటికీ ఆ ఉత్తర్వులే అమల్లో ఉండటం వల్ల అమరావతి నిర్మాణంలో పాలుపంచుకొంటున్న కంపెనీలు ఇసుక, కంకర, ఎర్రమట్టి తదితర వాటి కోసం దరఖాస్తు చేసుకుంటే అన్నిరకాల అనుమతులు, ఎన్‌ఓసీలు ఇవ్వడానికి కనీసం మూడు నుంచి ఐదు నెలల సమయం పడుతోంది. దీంతో సకాలంలో మెటీరియల్ అందక నిర్మాణ పనులు ఆలస్యం అవుతున్నాయి. దీన్ని గుర్తించి ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టింది. రాజధాని నిర్మాణ ప్రాజెక్టుల్లో భాగస్వామ్యమైన కంపెనీలు ఖనిజాల అనుమతుల కోసం దరఖాస్తు చేస్తే వారం రోజుల్లోపు నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పలు సందర్భాల్లో అధికారులకు సూచించారు. ఈ నేపథ్యంలో ముఖేశ్‌కుమార్ మీనా రాజధాని నిర్మాణ పనులు చేస్తున్న కంపెనీల ప్రతినిధులతో మాట్లాడి పలు అంశాలపై చర్చించారు. ఇందులో ఖనిజాల తవ్వకం, రవాణా అనుమతుల్లో నెలకొంటున్న జాప్యాన్ని నివారించాలని వారు కూడా కోరారు. అనుమతులను సులభతరం చేసే అంశంపై గనుల శాఖ డైరెక్టర్ చంద్రశేఖర్ ఇచ్చిన ప్రతిపాదనలను పరిశీలించి నూతన విధివిధానాలు రూపొందించారు.

ఇకపై వేగంగా అనుమతులు

ఎర్రమట్టి, రోడ్‌మెటల్, ఇసుక, ఇతర ఖనిజాల తవ్వకం, రవాణా కోరుతూ నిర్మాణ సంస్థల నుంచి వచ్చే దరఖాస్తులను కనీసం 15 రోజుల్లోగా జిల్లా గనుల సహాయక అధికారి పరిశీలించే గడువు ఉండేది. దాన్ని 2 రోజులకే కుదించారు.మైనింగ్ దరఖాస్తు రాగానే, అది ఏ ప్రాంతం పరిధిలోకి వస్తుందో చూసి సంబంధిత తహశీల్దార్‌కు ఒక్క రోజులోనే పంపించాలి.నిరభ్యంతర పత్రం జారీకి అవసరమైన నివేదికను తహశీల్దార్ కేవలం3రోజుల్లోనే గనుల శాఖకు పంపించాలి. ఇంతకు ముందు 20 రోజుల గడువు ఉండేది.మైనింగ్ దరఖాస్తుపై సర్వే, తనిఖీ నివేదికను 3రోజుల్లో, డీఎంజీఓస్థాయిలో ప్రాసెసింగ్‌కు మరో3 రోజుల గడవు ఇచ్చారు.జిల్లా ఏడీ, డీడీ నుంచి వచ్చిన ప్రతిపాదనలను పరిశీలించి 3 రోజుల్లోనే మైనింగ్‌కు సిఫారసు చేయాలి. ఆ తర్వాత మైనింగ్‌ప్లాన్‌ను వారం రోజుల్లోనే ఆమోదించాలి. ఇక రాష్ట్ర స్థాయిలో ఇచ్చే ఎన్‌ఓసీని 5 రోజుల్లో, మైనింగ్ ఆర్డర్‌ను 2 రోజుల్లోనే ఇవ్వాలని ప్రభుత్వం కొత్త గడువు నిర్దేశించింది. అంటే, ఏ స్థాయిలోనైనా దరఖాస్తులు వారం రోజుల్లోపే పూర్తి కావాలి. మండల, జిల్లా స్థాయిలో గరిష్ఠంగా మూడు రోజులకు మించి దరఖాస్తును అట్టిపెట్టుకోవద్దని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ దిశగా గనుల శాఖ డైరెక్టర్ వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది.

# పహల్గామ్ ఉగ్రదాడికి ఏడాది..

## ప్రధాని మోదీ ట్వీట్..

ఢిల్లీ: జమ్మూకాశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది భారతీయులు ప్రాణాలు కోల్పోయి నేటికి సరిగ్గా ఏడాది పూర్తయ్యింది. ఈ సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. 2025 ఏప్రిల్ 22న ఉగ్రవాదుల చేతిలో మృతిచెందిన వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత



కుటుంబాలకు దేశం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఉగ్రవాదానికి భారతదేశం ఎన్నటికీ తలొగ్గదని హెచ్చరించారు. ఇలాంటి హేయమైన కుట్రలు ఎన్నటికీ సఫలం కావని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.'గతేడాది ఇదే రోజున జరిగిన దారుణమైన పహల్గామ్ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన అమాయకులను స్మరించుకుంటున్నా. వారిని ఎన్నటికీ మరచిపోలేము. ఈ నష్టం నుంచి కోలుకుంటున్న మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నా. ఒక దేశంగా మనం దుఃఖంలోనూ, సంకల్పంలోనూ ఐక్యంగా నిలబడ్డాం. భారతదేశం ఏ రూపంలోనూ ఉగ్రవాదానికి తలొగ్గదు. ఉగ్రవాదుల హేయమైన కుట్రలు ఎన్నటికీ సఫలం కావు' అంటూ ప్రధాని మోదీ ట్వీట్ చేశారు.గతేడాది ఏప్రిల్ 22న దక్షిణ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రవాదులు రెచ్చిపోయారు. పర్యాటకులపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఓ స్థానికుడు సహా 25 మందిని దారుణంగా కాల్చి చంపేశారు. ఈ ఘటన ప్రపంచ దేశాలను ఉలిక్కిపడేలా చేసింది. దీంతో మే 7న భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. సర్జికల్ స్ట్రైక్స్ నిర్వహించి పాకిస్థాన్‌కి గట్టి జవాబు ఇచ్చింది. 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టింది. ఆపరేషన్ మహదేవ్ పేరుతో మరో ఆపరేషన్ చేపట్టి ఈ కాల్పులకు తెగపడిన ఉగ్రవాదులను పాకిస్థాన్ చేరుకోక ముందే హతమార్చింది.

# మాజీ సీఎం నాదెండ్ల భాస్కర్ రావు కన్నుమూత



మాజీ సీఎం నాదెండ్ల భాస్కర్ రావు (90) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న భాస్కర్ రావు ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. 1935 జూన్ 23న గుంటూరులో జన్మించిన నాదెండ్ల భాస్కర్ రావు 1978లో విజయవాడ ఈస్ట్ నుంచి పోటీ చేసి తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 1978 నుంచి 1989 వరకు ఎమ్మెల్యేగా కొనసాగారు. 1986 ఆగస్ట్ 16 నుంచి సెప్టెంబర్ 16 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎంగా బాధ్యతలు నిర్వర్తించారు. నాదెండ్ల భాస్కర్ రావు మృతిపట్ల సినీ, రాజకీయ ప్రముఖులుగ్ర్భాంతి వ్యక్తం చేశారు. నాదెండ్ల భాస్కర్ రావు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ సంతాపం తెలియజేశారు. నాదెండ్ల భాస్కర్ రావు కుమారుడు నాదెండ్ల మనోహర్ ప్రస్తుతం జనసేన పార్టీ తరపున ఏపీ మంత్రిగా సేవలందిస్తున్నారని తెలిసిందే

# బెంగాల్‌లో బాబ్రీ మసీదు కట్టనీయం: అమిత్‌షా



న్యూ ఢిల్లీ, : పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా మరోసారి ఘాటు విమర్శలు చేశారు. మమతా దీదీ ఎంత బలంగా కోరుకున్నా, ఎన్ని గట్టి ప్రయత్నాలు చేసినా బెంగాల్‌లో బాబ్రీ మసీదును బీజేపీ కట్టనీయదని స్పష్టం చేశారు. టీఎంసీ సిండికేట్ ముఠాలను బెంగాల్ నుంచి పారిపోయేలా చేస్తామన్నారు. బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల తొలివిడత పోలింగ్ ఈనెల 23న జరుగనుండగా, రెండో విడత ప్రచారంలో భాగంగా నార్త్ 24 పరగణాల జిల్లాలోని డుమ్ డుమ్ ఉత్తర్ ఏరియాలో బుధవారంనాడు జరిగిన ర్యాలీలో అమిత్‌షా పాల్గొన్నారు.'ఇవాళ బెంగాల్ మొత్తం సిండికేట్లమయంగా మారింది. సిమెంట్, ఇసుక, ఇటుకలు ఏమి కావాలన్నా మీరు సిండికేట్లకు డబ్బులు చెల్లించాలి. డుమ్ డుమ్ ప్రజలకు నేను ఒకటే చెప్పదలచుకున్నాను. ఈనెల 5వ తేదీ తర్వాత ఈ సిండికేట్ సభ్యులు తట్టాబుట్టా సద్దుకుని బెంగాల్ నుంచి పారిపోవడమో, వసలపోవడమో జరుగుతుంది' అని అమిత్‌షా అన్నారు.హుమయూన్ కబీర్ పేరుతో బాబ్రీ మసీదు నిర్మించాలని మమతాబెనర్జీ కోరుకుంటున్నారని అమిత్‌షా విమర్శించారు. 'ఎవరూ ఆందోళన చెందవద్దు. మమతా దీదీ ఎంత గట్టిగా కోరుకున్నప్పటికీ బెంగాల్‌లో బాబ్రీ మసీదు నిర్మాణాన్ని బీజేపీ అనుమతించే ప్రసక్తే లేదు' అని అన్నారు. ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీ, దుర్గాపూర్ మెడికల్ కాలేజీ, సౌత్ కోల్‌కతా లా కాలేజీలో ఘటనలు చూస్తే రాష్ట్రంలో శంతిభద్రతలు ఎంత దయనీయంగా ఉన్నాయెా అర్థమవుతుందన్నారు. రాత్రివేళల్లో మహిళల సంచారంపై మమతాబెనర్జీ చేసిన వ్యాఖ్యలు సిగ్గుచేటని విమర్శించారు. మే 5 తర్వాత ఆ పరిస్థితి ఉండదని, చిన్నారి ఆడపిల్లలు కూడా ధైర్యంగా స్కూటరుపై బయటకు వస్తే ఏ దుండగుడు అడ్డుకునే పరిస్థితి ఉండదని చెప్పారు. 'బంగారు బంగ్లా' కలను బీజేపీ సాకారం చేస్తుందని, బెంగాల్ సంస్కృతి, వారసత్వాన్ని తిరిగి సుసంపన్న చేస్తుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ తమిళనాడు, పుదుచ్చేరిలో రెండంకెల స్థాయిలో కూడా సీట్లు తెచ్చుకోలేదని, బెంగాల్‌లో ఆ పార్టీ ఖాతా తెరిచే పరిస్థితి కూడా లేదని అమిత్‌షా అన్నారు. చొరబాటుదారుల నుంచి బెంగాల్‌కు విముక్తి కల్పించే వారికే ప్రజలు ఓటు వేయాలని, ఈ ఎన్నికలు ఒక ఎమ్మెల్యేనో, ప్రభుత్వాన్నో ఎన్నుకోవడానికే సంబంధించి ఎన్నికలు కావని, రాష్ట్ర భవిష్యత్తుకు సంబంధించిన ఎన్నికలని చెప్పారు. 294 అసెంబ్లీ స్థానాలున్న బెంగాల్‌లో తొలివిడత 152 నియోజకవర్గాల్లో ఈనెల 23న పోలింగ్ జరుగనుండగా, తక్కిన స్థానాల్లో ఈనెల 29న పోలింగ్ జరుగుతుంది. మే 4న ఫలితాలు వెలువడతాయి.

# నేషన్ ఫస్ట్ గవర్నెన్స్‌పై ఏపీ మంత్రులకు సింగపూర్‌లో శిక్షణ



సింగపూర్ ఏప్రిల్ 22 ఆంధ్రప్రదేశ్ మంత్రుల బృందం సింగపూర్‌లో రెండో రోజు పర్యటన ముగిసింది. ఈ పర్యటనలో మంత్రులు నారాయణ, బీసీ జనార్దన్ రెడ్డి, వంగలపూడి అనిత, అనగాని సత్యప్రసాద్, కింజరాపు అచ్చెన్నాయుడు, సత్యకుమార్ ఉన్నారు. ఉదయం సింగపూర్ హోంమంత్రి షణ్ముగంతో మంత్రులు సమావేశం అయ్యారు.నేషన్ ఫస్ట్ గవర్నెన్స్, రాజకీయ జవాబుదారీతనంపై శిక్షణ కార్యక్రమంలో మంత్రులు పాల్గొన్నారు. సమర్థవంతమైన నాయకత్వం అందించడం, ప్రభుత్వ యంత్రాంగం అంతా కలిసి సమన్వయంతో పనిచేసే విధానం వంటి అంశాలపై మంత్రులు చర్చించారు. మధ్యాహ్నం సింగపూర్ సిటీ గ్యాలరీని మంత్రులు సందర్శించారు. గడిచిన 50 ఏళ్లలో సింగపూర్ అభివృద్ధి చెందిన విధానం, భవిష్యత్తు ప్రణాళికలతో ఉన్న గ్యాలరీని సందర్శించారు.సింగపూర్ కో ఆపరేషన్ ఎంటర్ ప్రైజ్ ఆధ్వర్యంలో గవర్నెన్స్ ఎక్సలెన్స్ ప్రోగ్రాంపై శిక్షణ పొందారు. సింగపూర్ ప్రధాని స్ట్రాటజీ గ్రూప్‌లో భాగంగా ఉన్న సెంటర్ ఫర్ స్ట్రాటజిక్ ఫ్యూచర్స్ సంస్థను మంత్రులు సందర్శించారు. నేషనల్ యూనివర్శిటీ ఆఫ్ సింగపూర్ సిటీస్‌ను సందర్శించారు. సింగపూర్‌లో ఆధునిక నగరాల అభివృద్ధి, భవిష్యత్తు సవాళ్లపై సింగపూర్ సిటీస్ పనిచేస్తోంది. దీర్ఘకాలిక పట్టణ ప్రణాళిక, భూ వినియోగ పాలన, ప్రభుత్వ శాఖలు - సంస్థల మధ్య సమన్వయం వంటి అంశాలపై సింగపూర్ ప్రతినిధులు వివరించారు.






# సంపాదకీయం

గురువారం 23-04-2026

## భారత్ లో పెరుగుతున్న ఆటమ్నల్ రొమాన్స్

ఒకప్పుడు అరవై ఏళ్లు వచ్చాయంటే... ఆధ్యాత్మిక చింతన, మనవలు, మనవరాళ్లతో కాలక్షేపం, విశ్రాంతి జీవితం మాత్రమే గుర్తుకు వచ్చేది. కానీ ఆధునిక భారత వృద్ధతరం మాత్రం నాకొక గాల్ ఫ్రెండ్ కావాలిరా అంటూ పాడుకుంటున్నారు. యూత్‌తో పోటీ పడి మరీ డేటింగ్ యాప్‌ల్లో ఖాతాలు తెరుస్తున్నారు. ప్రేమ, తోడు కోసం సెకండ్ ఇన్నింగ్స్ కోసం అడుగులు వేస్తున్నారు. విదేశాల్లో సాధారణమైన ఆటమ్నల్ రొమాన్స్ అంటే మలి వయసు ప్రేమ ఇప్పుడు భారత్‌లో కూడా చాలా వేగంగా విస్తరిస్తోంది. ముంబై, ఢిల్లీ, కోల్‌కతా వంటి మెట్రో నగరాల్లో వృద్ధుల కోసం ప్రత్యేకంగా సింగిల్ మిక్సర్స్ నిర్వహిస్తున్నారు. ఇక్కడ వారు రిటైర్‌మెంట్ ప్లాన్లు, ఆరోగ్య విశేషాలు చర్చించుకుంటూనే తమకు నచ్చిన తోడును ఎంచుకుంటున్నారు. భారత్‌లో సగటు ఆయుర్దాయం 50 నుంచి 71 ఏళ్లకు పెరిగింది. అంటే రిటైర్‌మెంట్ తర్వాత కూడా సుమారు రెండు దశాబ్దాల జీవితం మిగిలే ఉంటోంది. పిల్లలు విదేశాల్లో లేదా ఇతర నగరాల్లో స్థిరపడటం వల్ల సుమారు 15 శాతం మంది వృద్ధులు నగరాల్లో ఒంటరిగా ఉంటున్నారు. ముఖ్యంగా కోవిడ్ తర్వాత ఒంటరిగా ఉండటం మానసిక ఆందోళనలు, డిప్రెషన్ వంటి సమస్యలు పెరుగుతున్నాయి. వీటిపై అవగాహన పెరిగింది. కేవలం శారీరక ఆకర్షణ కంటే, మనసు విప్పి మాట్లాడే ఒక తోడు ఉండాలనే కోరిక వారిని ఈ దిశగా నడిపిస్తోంది. "మేం కూడా సంతోషంగా ఉండటానికి అర్హులమే'' అనే భావన ఇప్పుడు బలపడుతోంది. ప్రముఖ నటుడు ఆశిష్ విద్యార్థి 57 ఏళ్ల వయసులో రూపాలి బరువాను వివాహం చేసుకున్నారు. జీవితంలో ఏ దశలోనైనా తోడు అవసరమని, సంతోషంగా ఉండే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని ఆయన చెప్పుకొచ్చారు. వారిద్దరూ కలిసి ఫిఫ్టీ ప్లస్ జిందగీ అనే యూట్యూబ్ ఛానెల్ ద్వారా తమ ప్రయాణాన్ని పంచుకుంటున్నారు. బాలీవుడ్ నటి సుహాసిని ములే 60 ఏళ్ల వయసులో వివాహం చేసుకున్నారు. ఫేస్‌బుక్ ద్వారా పరిచయం అయిన ఒక శాస్త్రవేత్తను పెళ్లి చేసుకున్నారు. సమాజం ఒత్తిడి వల్ల కాకుండా, తనకు తోడు కావాలని అనిపించినప్పుడు మాత్రమే ఆమె ఈ నిర్ణయం తీసుకున్నారు. సెలబ్రిటీలే కాకుండా సామాన్యులు కూడా ఈ బాటలో ఉన్నారు. కేరళకు చెందిన గోకుల్ శ్రీధర్ అనే వ్యక్తి తన తల్లి పడుతున్న కష్టాలు చూసి పునర్వివాహం చేశాడు. ఇది 2013లో సంచలనంగా మారింది. కునాల్ అశోక అనే ఇద్దరు బాల్య స్నేహితులు సుమారు 35 ఏళ్ల తర్వాత కలుసుకున్నారు. అప్పటికే వారి భాగస్వాములను కోల్పోయారు. చివరకు 2023లో వాళ్ల 60వ ఏట వివాహ బంధంలోకి అడుగు పెట్టారు. టెక్నాలజీ కేవలం యువతకే కాదు, వృద్ధులకు కూడా వరంగా మారింది. నేడు భారతీయ వృద్ధులు ఉపయోగిస్తున్న టాప్ యాప్‌లు ఒకసారి పరిశీలిస్తే ఆసక్తికరంగా ఉంటుంది. 50 ప్లస్ క్లబ్‌ను కేవలం వీళ్ల కోసమే రూపొందించారు. ట్రూలీ మాడ్లీ ఏ యాప్ కూడా 50 ప్లస్ వాళ్లకు క్రియేట్ చేశారు. ఇందులో సబ్‌స్క్రిప్షన్‌లు కోవిడ్ తర్వాత భారీగా పెరిగింది. క్వాక్‌క్వాక్ అండ్ బాంబుల్ అనే యాప్ ప్రాంతీయ భాషల్లో సపోర్ట్ చేస్తుంది. అందుకే ఇందులో ఉండే వారి సంఖ్య చాలా ఎక్కువగా ఉంది. అయితే డేటింగ్ యాప్‌లలో పురుషులు ఎక్కువగా యూజ్ చేస్తున్నారు. మహిళలు నేరుగా మిక్చర్స్, సిర్ఫ్ కాఫీ వంటి వెరిఫైడ్ సర్వీస్‌లను ఇష్టపడుతున్నారువాడేంటో అప్పుడే బట్టతల వచ్చేసింది. ఇంత తొందరగా ముసలాడు అయిపోయాడు" అని కామెంట్స్ చేస్తుంటారు. కొందరైతే మరీ దారుణంగా బాడీషేమింగ్ చేస్తారు. రియాల్టీ ఏంటంటే ప్రతి ఒక్కరూ లైఫ్‌లో ముసలోళ్లు అవుతారు. కానీ...అందరికీ ఈ వృద్ధాప్యం రెండు సార్లు వస్తుందట. ఇటీవల జరిగిన ఓ రీసెర్చ్‌లో ఇదే విషయం వెల్లడైంది. సాధారణంగా రిటైర్ అయ్యే ఏజ్ వస్తే అప్పుడు ముసలితనం వచ్చేసినట్టు భావిస్తుంటాం. కానీ...అంత కన్నా ముందు నుంచే మన శరీరంలోని కణాల్లో శక్తి తగ్గిపోతుంది. 25–75 ఏళ్ల మధ్యలో ఉన్న వాళ్ల శరీరాల్లోని కణాల పని తీరుని ట్రాక్ చేశారు. ఆ క్రమంలోనే చాలా మందిలో 44 ఏళ్ల నుంచే కణాల్లో వృద్ధాప్య ఛాయలు కనిపించడం మొదలైంది. 60 ఏళ్లకు పూర్తి స్థాయిలో వృద్ధాప్యం వచ్చేసిందని గుర్తించారు. అంటే దాదాపు రెండు సార్లు ముసలితనం వచ్చేసినట్టే లెక్క. ఇలా శరీరంలోని కణాల్లో శక్తి మెల్లగా తగ్గిపోవడాన్నిలైనర్ ఏజింగ్ గా చెబుతున్నారు పరిశోధకులు. సాధారణంగా 40 ఏళ్లు వచ్చాక మహిళల్లో మెనోపాజ్ ఆగిపోతుంది. అప్పటి నుంచే వాళ్లకు వృద్ధాప్యం వచ్చినట్టు పరిగణిస్తారు. అయితే...పురుషుల్లోనూ 40 ఏళ్లు దాటాక ఇదే పరిస్థితి వస్తున్నట్టు ఈ పరిశోధన వెల్లడించింది. 44 ఏళ్లకు ఎప్పుడైతే వృద్ధాప్యం మొదలవుతుందో అప్పటి నుంచి గుండె సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం పొంచి ఉంటుందని ఈ రీసెర్చ్ స్పష్టం చేసింది. మద్యం సేవించే వాళ్లకు ఈ ముప్పు మరింత ఎక్కువ. ఇదే వయసులో మిగతా వ్యాధులు వచ్చేందుకూ ఆస్కారముంటుంది. 40–59 మధ్య వయసున్న వాళ్లలో 40% మందికి హార్ట్ అటాక్‌లు వచ్చే అవకాశముందని వివరించింది. 60 ఏళ్లు దాటాక ఈ రిస్క్ 75% వరకూ పెరుగుతుందని తేల్చి చెప్పింది. సరిగ్గా ఇదే వయసులో పార్కిన్సన్, అల్జీమర్స్ లాంటి వ్యాధులూ అటాక్ చేసే ప్రమాదముంది. 40 ఏళ్లు దాటగానే కొందరిలో చర్మం ముడతలుబడిపోతుంది. అదే వృద్ధాప్యానికి సంకేతం. ఈ వయసులోనే మోకాళ్ల నొప్పులు మొదలవుతాయి. గాయాలైతే అవి మానడానికీ చాలా సమయం పడుతుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించిన వివరాల ప్రకారం..అంతర్జాతీయంగా 40 ఏళ్లకే వృద్ధాప్యం వస్తున్న దాఖలాలు పెరుగుతున్నాయి. పైగా ప్రపంచవ్యాప్తంగా వృద్ధుల సంఖ్య పెరుగుతోంది. 2019లో 60 ఏళ్లకు వృద్ధాప్యం వచ్చిన వాళ్ల సంఖ్య 100 కోట్లుగా ఉండగా 2030 నాటికి ఇది 140 కోట్లకి, 2050 నాటికి 200 కోట్లకు చేరుకుంటుందని అంచనా వేసింది.

# పైసలు ల్లేకుండానే పదవులు

హైదరాబాద్, ఏప్రిల్ 22, (న్యూస్ పల్స్) కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెం టనే 37 మందిని చైర్మన్లుగా నామినేటెడ్ పదవుల్లో భర్తీచేసింది. ఆ తర్వాత మరో ఐదారుగు రిని ప్రభుత్వం నియమించింది. ఇంకా భర్తీచేయని నామినేటెడ్ పోస్టులు 30కి పైగానే ఉన్నాయి. అయితే మొదటి విడతలో భర్తీచేసిన వాటిలో కీలకమైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనా ర్టీ, మహిళా, దివ్యాంగులతో పాటు వివిధ కులాల కార్పొరేషన్లు కూడా ఉన్నాయి. మొదటగా భర్తీచేసిన చైర్మన్ల పదవీ కాలం జూలై రెండోవారంలో ముగుస్తుంది. అయితే వీరి పదవీ కాలంలో ఏ ఒక్కరికి కూడా కార్పొరేషన్ల ద్వారా నిధులు ఇవ్వలేదు. దాంతో కార్పొరేష న్ల ద్వారా సాయం చేయలేని పరిస్థితి నెలకొన్నది. ఆయా కార్పొరేషన్ల చైర్మన్లకు రుణాలు ఇప్పించాలని నిత్యం ఒత్తిడి ఉన్నా.. చైర్మన్లు చేసేదేమిలేక మిన్నకుండిపోతున్నారు. పార్టీ ఇచ్చిన కార్యక్రమాలు, సమావేశాలకు వెళ్లడం తప్ప.. ప్రభుత్వపరంగా నిరుద్యోగ యువతకు, నమ్ముకున్న కేడర్‌కు న్యాయంచేయలేని పరిస్థితి వారిది. పదవీకాలం ముగియనుండటం తో తమకు మరోసారి అవకాశం కల్పించాలని ప్రభుత్వ పెద్దలకు విజ్ఞప్తి చేస్తున్నట్లుగా తెలుస్తున్నది. రాష్ట్రంలోని వివిధ కార్పొరేషన్ల ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించలేని దుస్థితి నెలకొన్నది. నిధుల లేమితో గతేడాది అట్టహాసంగా ప్రారంభించిన యువ వికాసం పథకం అటకెక్కింది. ఈ పథకం కోసం లక్షలాది మంది దరఖాస్తులు చేసుకున్నారు. అయితే సర్కార్ నిధులు విడుదల చేయకపోడంతో నిరుద్యోగ యువత ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఇక ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, పిషర్మెన్, వికలాంగులతో పాటు వివిధ కులాల ఫెడరేషన్లు, కార్పొరేషన్లలో.. యువతకు

### ఉత్సవ విగ్రహాలుగా నామినేటెడ్ నేతలు

ఉమ్మడి రాష్ట్రం లో ప్రతి ఏటా సబ్సిడీ ద్వారా ప్రభుత్వం రుణాలు ఇవ్వడం జరుగుతుండేది. కానీ, రాష్ట్ర విభజన తర్వాత పరిస్థితి మారి పోయింది. బీఆర్ఎస్ హయాంలో రెండు, మూడేళ్లు నిరుద్యోగ యువతకు రుణాలు ఇచ్చినా.. వాటికి సబ్సిడీని విడుదల చేయలేదు. కాంగ్రెస్ ప్రభు త్వం ఏర్పడి రెండున్నరేళ్లు పూర్తికావస్తున్నా ఇప్పటివరకు ఒక్కరికి కూడా ఆయా కార్పొరేషన్ల ద్వారా రుణాలు ఇవ్వలేదు. ఎన్నికల ముందు ఇప్పుడున్న కార్పొరేషన్లకు అదనంగా కులాలవారీగా కార్పొరేషన్లు ఏర్పాటుచేసి.. ఆయావర్గాల యువతను రుణాలు ఇచ్చి ఆర్థికంగా బలోపేతం చేస్తామన్న హామీ నీటి మూటగానే మారిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ సర్కార్ కార్పొరేషన్ల ద్వారా కొత్త రుణాలు ఇవ్వకపోగా.. గత ప్రభుత్వం హయాంలో ఇ చ్చిన రుణాలకు కనీసం సబ్సిడీ నిధులను కూడా విడుదల చే యడం లేదు. దీంతో గతంలో రుణాలు తీసు కున్న వ్య క్తులు.. తిరిగి బ్యాంకులకు అప్పులు చెల్లించలేని పరిస్థితి నెలకొన్నది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా గత ప్ర భుత్వంలో లక్షలాది మంది యువత ఎ క్కువగా వాహనాలు తీసుకొని సొంతంగా నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. రూ. 1 లక్ష వరకు 80 శాతం, రూ. 2 లక్షల వర కు 70 శాతం, రూ. 3 నుంచి రూ. 10 లక్షల వరకు 60 శాతం వరకు ఇస్తామన్న సబ్సిడీని ప్రభుత్వం ఇప్పటీ వరకు విడుదల చేయకపో వడంతో లబ్దిదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. గిరిజన కార్పోరేషన్ ద్వారా ఎస్టీ యువత దాదా పు 29 వేల మంది వరకు సబ్సిడీ రుణాల కోసం ఎదురు చూ స్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బ్యాంకుల ద్వారా రు ణాలు తీసుకున్నారు. వీరికి సబ్సి డీ కింద ప్రభుత్వం సుమారుగా రూ. 221 కోట్ల వరకు విడుదల చేయాల్సి ఉంది. ఎస్సీ కార్పోరేషన్ నుంచి కూ డా గత సర్కార్ హయాంలోనే 50 వేల మందికి పైగా పథకాల కింద సబ్సీడీ రుణాలు తీసుకున్నారు. ఎస్సీ కార్పోరేషన్ సబ్సిడీ కింద విడుదల చేయాల్సిన రూ. 300 కోట్ల వరకు ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టినట్లు అ ధికారులు పేర్కొంటున్నారు. బీసీ కార్పొరేషన్‌తో పాటు మిగతా కులాల కార్పోరేషన్లలోనూ ఇదే పరిస్థితి.

## దిగ్బంధనాన్ని తొలగిస్తేనే శాంతి చర్చలకు వస్తాం.. స్పష్టం చేసిన ఇరాన్



అమెరికా–ఇరాన్ దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం గడువు ఇవాళ్టితో ముగిసింది. అయినా ఇస్లామాబాద్ వేదికగా రెండో విడత శాంతి చర్చలపై సందిగ్ధం వీడలేదు. ఏప్రిల్ 8న కుదిరిన రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందాన్ని మరికొన్ని రోజులు పొడిగించుకోనున్నట్లు ట్రంప్ ప్రకటించారు. అయితే ఈ ప్రకటనను ఇరాన్ పెద్దగా పట్టించుకోవడంలేదు. హర్మూజ్‌లో తమ నౌకలపై అమెరికా దిగ్బంధనాన్ని తొలగిస్తేనే తాము చర్చలకు వస్తామని తెగేసి చెప్పింది. ఐక్యరాజ్యసమితిలో ఇరాన్ రాయబారి అమీర్ సయీద్ ఇరావానీ మాట్లాడుతూ.. కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికాతో రెండోవిడత చర్చలు జరిపేందుకు తాము సిద్ధమేనని పేర్కొన్నారు. అయితే హర్మూజ్‌లో తమ నౌకలపై కొనసాగుతోన్న దిగ్బంధనాన్ని అమెరికా ఎత్తివేయాలని షరతు విధించారు. తమ నౌకలను దిగ్బంధించడంతో.. అమెరికా కాల్పుల విరమణ ఉల్లంఘనకు పాల్పడిందని ఇరావానీ అన్నారుఘ్బంధనాన్ని తొలగించాలని తాము అమెరికాను అడిగామని, అందుకు అమెరికా కూడా సిద్ధంగా ఉన్నట్లు తమకు కొన్ని సంకేతాలు అందాయని ఇరావానీ అన్నారు. దిగ్బంధనం తొలగించిన వెంటనే.. ఇస్లామాబాద్‌లో చర్చలు ప్రారంభమవుతాయన్నారు. అమెరికా చర్చలు కాకుండా యుద్ధం చేయాలని అనుకుంటే అందుకు కూడా తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు.

## సాయమ్మ చెరువులో అక్రమ మట్టి రవాణా

టేకులపల్లి, ఏప్రిల్ 22 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలోని కొత్తతండా జి గ్రామ పంచాయితీ సమీపంలో ఉన్న సాయమ్మ చెరువులో గత నెల రోజులుగా అక్రమంగా మట్టి తవ్వకాలు కొనసాగుతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. చెరువులో నుండి భారీగా మట్టిని తోడి ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామస్తుల వివరాల ప్రకారం.. కొంతమంది అక్రమదారులు ప్రజాప్రతినిధుల అండదండలతోనే ఈ మట్టి రవాణా నిర్వహిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ఇతర అవసరాలకు మట్టి అవసరాన్ని ఆసరా చేసుకుని ఒక్కో ట్రాక్టర్‌కు రూ. 400 నుండి రూ. 500 వరకు వసూలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ అక్రమ తవ్వకాల వల్ల చెరువు ఆకృతి దెబ్బతినడంతో పాటు భవిష్యత్‌లో ప్రమాదాలు చోటుచేసుకునే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి అక్రమ మట్టి తవ్వకాలను అరికట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. దీనిపై టేకులపల్లి తాసీల్దార్ ఎల్. వీరభద్రంను వివరణ కోరగా మట్టి రవాణాకి ఎటువంటి అనుమతి ఇవ్వలేదని, మట్టి రమణపై ఏ విధమైన ఫిర్యాదు రాలేదని, అక్రమ మట్టి రవాణా చేస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.



## హైకోర్టు తీర్పుతో ధర్మం గెలిచింది.. వెలుగులోకి రేవంత్ రెడ్డి డ్రామాలు : హరీష్ రావు

కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ కోసం ఏర్పాటైన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక అంశంలో కమిషన్ సమర్పించిన నివేదిక ఆధారంగా అప్పటి ప్రభుత్వ పెద్దలు సంబంధిత అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ హైకోర్టు ఆదేశిస్తూ కీలక తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు స్టేను మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు స్వాగతించారు. తెలంగాణ సమాచారంసత్యమేవ జయతే.. కమిషన్ నివేదిక చెల్లదని హైకోర్టు చెప్పింది. హైకోర్టు తీర్పుతో ధర్మం గెలిచింది. కాళేశ్వరం పేరుతో బీఆర్ఎస్‌పై బురద జల్లే ప్రయత్నం చేశారు. సీఎం కాళేశ్వరంపై తప్పుడు ప్రచారం చేశారు. రేవంత్ రెడ్డి డ్రామాలు వెలుగులోకి వచ్చాయి. మేడిగడ్డ పిల్లర్ల మరమ్మతులు పూర్తి చేయాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. హైకోర్టు తీర్పు సీఎం రేవంత్ రెడ్డికి చెంపపెట్టు. కాళేశ్వరం కూలేశ్వరం అయిందని రేవంత్ రెడ్డి మాట్లాడారు. ప్రాథమిక హక్కులు, సహజ న్యాయ సూత్రాలను విస్మరిస్తూ నడిపిన విచారణను ఉన్నత న్యాయస్థానం తప్పుబట్టింది. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వ రాజకీయ కుట్రలు బట్టబయలయ్యాయి. ప్రజా సమస్యలు పక్కన పెట్టి డ్రామాలు ఆడిన రేవంత్ రెడ్డి నిజ స్వరూపం హైకోర్టు తీర్పుతో తేటతెల్లం అయ్యిందన్నారు హరీష్ రావు. ఎవరు ఔనన్నా కాదన్నా? ముమ్మాటికీ కాళేశ్వరం తెలంగాణకు ప్రాణేశ్వరం.. అని హరీష్ రావు పునరుద్ఘాటించారు.




## హైకోర్టు తీర్పుతో హర్షాతిరేకాలు.. ఓ వైపు పాలాభిషేకం.. మరోవైపు జలాభిషేకం

తొగుట : కాళేశ్వరం కూలేశ్వరం అంటూ దుష్ప్రచారం చేస్తూ కేసీఆర్‌పై అసత్య ప్రచారం చేయడానికి రేవంత్ సర్కార్ ఏర్పాటు చేసిన పీసీ ఘోష్ కమిషన్ నివేదిక పక్షపాతంగా ఉందని హైకోర్టు కొట్టివేయడంపై తొగుట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. పీసీ ఘోష్ కమిషన్ నివేదికను హైకోర్టు కొట్టి వేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ తొగుట మండలంలోని చందాపూర్ వద్ద పారుతున్న కూడవెల్లి వాగులో కాళేశ్వరం జలాలతో కేసీఆర్ చిత్ర పటానికి పూలు వేసి పాలతోపాటు కాళేశ్వరం జలాలతో జలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పీసీ ఘోష్ కమిషన్ నివేదిక పారదర్శకంగా లేదని తీర్పును కొట్టి వేయడంతోపాటు నివేదిక ఆధారంగా కేసీఆర్, హరీశ్ రావులపై ఎలాంటి చర్యలు చేపట్టవద్దని, లోపభూయిష్టమైన నివేదిక ఆధారంగా సీబీఐ విచారణ చేయవద్దని అదేశించడం జరిగిందన్నారు. హైకోర్టు తీర్పు కాంగ్రెస్ పార్టీకి చెంపపెట్టు లాంటిదని, అసత్యాలపై సత్యం గెలిచిందన్నారు. రాజకీయ కక్ష సాధింపుతో నిజాలను వక్రీకరించాలనుకున్న వారి ప్రయత్నాలకు కోర్టు తీర్పు బుద్ధి చెప్పిందన్నారు. తెలంగాణ కోసం అహర్నిశలు కష్టపడిన కేసీఆర్ నాయకత్వం,



ప్రజాహితం కోసం నిరంతరం పనిచేసిన హరీష్ రావు సేవలు మళ్లీ న్యాయస్థానం ముందు న్యాయం పొందాయన్నారు. ఇది కేవలం ఒక తీర్పు కాదని, ప్రజల నమ్మకానికి వచ్చిన ధృవీకరణ అన్నారు..60 ఏండ్లుగా కరువు కాటకాలతో తల్లడిల్లిన తెలంగాణలో కాళేశ్వరం జలాలు పారించి సస్యశ్యామలం చేసిన కేసీఆర్‌పై నిందలు మానుకోవాలన్నారు. అనవసర ఆరోపణలు చేసినవారు ఇకనైనా నిజాలను అంగీకరించాలని, తెలంగాణ అభివృద్ధి కోసం కెసిఆర్ తీసుకున్న ప్రతి నిర్ణయం ప్రజల మేలు కోసమేనని ఈ తీర్పు స్పష్టం చేసిందన్నారు. తెలంగాణ సమాచారంఎన్ని కుట్రలు చేసినా అసత్యాలపై పోరాటం కొనసాగుతుందని, సత్యమే చివరికి విజయం సాధిస్తుందన్నారు. ఇప్పటికైనా రేవంత్ సర్కార్ కుట్రలు మానుకొని ఎన్‌డీఎస్‌ఏ నివేదిక ప్రకారం మేడిగడ్డ బారాజ్‌కు మరమ్మత్తు లు చేయాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరంపై రేవంత్ సర్కార్ కుట్రలు హైకోర్టు తీర్పుతో కుప్పకూలాయని సర్పంచ్ బక్క కనకయ్య పేర్కొన్నారు. ప్రభుత్వంకు చిత్త శుద్ధి ఉంటే వెంటనే దుబ్బాక నియోజకవర్గంలో ఉప కాలువలు పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జనగామ సుభాష్ గౌడ్, చంద స్వామి, బండారు స్వామి గౌడ్, బోయిని శ్రీనివాస్, భూమయ్య, మల్లేశం, మహేష్, రఫిక్ పాషా, బొడ్డు స్వామి, మనోహర్, సుతారి రాములు, పిట్ల వెంకటేష్, బంధారం సంతోష్, జహంగీర్, రాంబాబు, నాగరాజు, రాకేష్, నవీన్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

### చట్టాలపై అవగాహనతోనే సామాజిక మార్పు : సీనియర్ సివిల్ జడ్జి సౌజన్య

ఝరాసంగం, ఏప్రిల్ 22: చట్టాలపై అవగాహన కల్పించడం ద్వారానే నేర రహిత, సురక్షిత సమాజాన్ని నిర్మించవచ్చని సంగారెడ్డి జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, డీఎల్ఎస్ఏ సెక్రటరీ సౌజన్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. బాధ్యతాయుతమైన సమాజ నిర్మాణం కోసం సమాజంలో మార్పు రావాలంటే కేవలం చట్టాలు ఉండటం సరిపోదని, వాటి గురించి ప్రతి ఒక్కరికీ తెలియజేయడం కూడా అంతే ముఖ్యమని ఆమె పేర్కొన్నారు. గ్రామస్థాయిలో పనిచేసే క్షేత్రస్థాయి అధికారులు అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లు, గ్రామ కార్యదర్శులు, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య కీలక వారధులని, వారు చట్టాలపై పూర్తి అవగాహనతో పనిచేయాలని సూచించారు. బాల్య వివాహాలు బాలల హక్కులను కాలరాయడమేనని, వీటిని అరికట్టడంలో గ్రామ పెద్దలు, మహిళా సంఘాల పాత్ర కీలకమని తెలిపారు. బాల్యం చదువుకే పరిమితం కావాలని, పిల్లలను పనిలో పెట్టుకోవడం నేరమని స్పష్టం చేశారు. పోక్సో చట్టం, పిల్లలపై జరిగే లైంగిక వేధింపుల నుంచి రక్షణ కల్పించే ఈ చట్టం గురించి క్షుణ్ణంగా వివరించారు. బాధితులకు అందాల్సిన న్యాయం, అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించడంలో అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని జడ్జి సౌజన్య కోరారు. ఈ సదస్సులో ఎంపీడీవో, ఎంపీవో, సీడీపీవో వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, గ్రామ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పిఠాపురంలోనే ఎందుకు అలా...

కాకినాడ, ఏప్రిల్ 22, (న్యూస్ పల్స్) పిఠాపురం లో టీడీపీ , జనసేన పార్టీ నాయకుల మధ్య నేడు మరోసారి భగ్గుమనే రేంజ్ లో గొడవలు చెలరేగాయి. పాడా మీటింగ్ కి హాజరు అయ్యేందుకు ఇరు పార్టీ నాయకులకు సంబంధించిన ముఖ్య నేతలు , కార్యకర్తలు హాజరయ్యారు. అయితే ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కొన్ని ఫ్లెక్సీలలో కేవలం పవన్ కళ్యాణ్ ఫోటోలు మాత్రమే ఉండడం , సీఎం చంద్రబాబు ఫోటోలు లేకపోవడం తో , ఇదేంటి అని అధికారులను వర్మ మరియు తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు ప్రశ్నించారు. అక్కడి నుండి మొదలైన గొడవ తారా స్థాయికి చేరుకుంది. గతం లో వైసీపీ పార్టీ నుండి పిఠాపురం నియోజగవర్గం ఎమ్మెల్యే గా పని చేసిన పెండెం దొరబాబు , ఇప్పుడు జనసేన పార్టీ లోకి అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. పెండెం దొరబాబు కి వర్మ కి మధ్య లో పచ్చ గడ్డి వేస్తే భగ్గుమనే రేంజ్ గొడవలు ఎప్పటి నుండో ఉన్నాయి.ఇక నేడు వీళ్లిద్దరు ఈ గొడవలో ఒకరిని ఒకరు తారాస పడడంతో మాటకు మాట పెరిగింది. పెండెం దొరబాబు అయితే నేరుగా వర్మ ని కొట్టేందుకు ముందుకు దూసుకొని వెళ్ళిపోయాడు. దీంతో అక్కడ ఇరు వర్గాల మధ్య తీవ్రమైన ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. పెండెం దొరబాబు పై వర్మ ఒక రేంజ్ లో ఫైర్ అయ్యాడు. ఈ ప్రాంతానికి ఎమ్మెల్యే గా ఉన్నంత కాలం మట్టిని దోచుకున్నాడని, చెరువులను తవ్వేశాడని, అతని పై 150 కోట్ల రూపాయిల అవినీతి ఆరోపణలు ఉన్నాయని , కూటమి అధికారం లో ఉంది కాబట్టి , ఎక్కడ తన అవినీతిని బయటకు తీసుకొస్తారని భయం తోనే ఆయన జనసేన పార్టీలో దూరాడు అంటూ మండిపడ్డాడు. పవన్ కళ్యాణ్ గారిని గెలిపించుకోవడం కోసం మేము ఎంతో కష్టపడి పని చేశాము , కానీ ఈ పెండెం దొరబాబు పవన్ కళ్యాణ్ ని ఓడించడం కోసం కోట్లు ఖర్చుపెట్టాడు , అందుకు నా దగ్గర ఆధారాలు కూడా ఉన్నాయి అంటూ చెప్పుకొచ్చాడు .ప్రైవేట్ కార్యక్రమాల్లో వాళ్ళు ఎవరి ఫోటోలు పెట్టుకున్నా అభ్యంతరం లేదని , కానీ ప్రభుత్వ కార్యక్రమాల్లో సీఎం గారి ఫోటోలు లేకపోతే ఎలా ?, అధికారులను ప్రశ్నిస్తే తప్పు అయిపోయింది క్షమించండి అంటూ ఆ ఫ్లెక్సీని తొలగించారు , నిజంగా తప్పు జరగకపోతే అతను క్షమాపణలు చెప్పాల్సిన అవసరం ఏంటని వర్మ నిలదీశాడు. ఇది మొదటిసారి జరగడం కాదని , పది సార్లు జరిగిందని , అసలు పిఠాపురం నియోజగవర్గం లో



సీఎం గారి ఫోటో పడడం లేదని , ఆయన ఫోటో పడకపోతే చంద్రబాబు నాయుడు గారైన ఊరుకుంటాడేమో కానీ , మేము అసలు ఊరుకోమని , ఎందుకంటే ఆయన మా నాయకుడని , 22 ఏళ్ళ నుండి కలిసి పని చేస్తున్నాము అంటూ చెప్పుకొచ్చాడు. ఇంకా ఆయన ఏమి మాట్లాడాడో ఈ క్రింది వీడియో లో చూడండి.

పిఠాపురంలో టీడీపీ లబ జనసేన

టీడీపీ నేత వర్మ, జనసేన నేత పెండెం దొరబాబు మధ్య ఫ్లెక్సీ వివాదం

ఫ్లెక్సీలో చంద్రబాబు ఫోటో లేకపోవడంపై టీడీపీ నేత వర్మ తీవ్ర ఆగ్రహం

ఈ విషయంలో వర్మతో వాగ్వాదానికి దిగిన జనసేన నేత తుమ్మలబాబు

తర్వాత వాగ్వాదం ముదరడంతో వర్మపైకి దూసుకెళ్లిన జనసేన నేత పెండెం

టీడీపీ-జనసేన నేతల మధ్య, ఫ్లెక్సీల వార్

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో కూటమి రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. గతంలోనే పలుమార్లు విభేదాలు పొడసూపిన టీడీపీ-జనసేన నేతల మధ్య, తాజాగా ఫ్లెక్సీల విషయంలో తలెత్తిన వివాదం తోపులాట వరకు దారితీసింది. పిఠాపురంలో ఏర్పాటు చేసిన ఒక ఫ్లెక్సీలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోటో లేకపోవడంపై టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ధర్మాన్ని పాటించకుండా సీఎం ఫోటో లేకుండా ఫ్లెక్సీలు ఎలా వేస్తారని ఆయన ప్రశ్నించారు.ఈ విషయంలో స్థానిక జనసేన నేతలతో ఆయన వాగ్వాదానికి దిగారు. వర్మ వ్యాఖ్యలపై జనసేన నేత తుమ్మల బాబు గట్టిగా స్పందించారు. మాట మాట పెరగడంతో అక్కడే ఉన్న జనసేన కీలక నేత, మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు ఒక్కసారిగా వర్మపైకి దూసుకెళ్లారు. నేతల మధ్య వాగ్వాదం జరుగుతుండగానే ఇరు పార్టీల కార్యకర్తలు ఒకరినొకరు తోసుకున్నారు. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. చూస్తుండగానే తోపులాట పెరగడంతో పోలీసులు రంగంలోకి దిగి పరిస్థితిని చక్కదిద్దారు.కార్యకర్తలను చెదరగొట్టి నేతలను శాంతింపజేసే ప్రయత్నం చేశారు. అయితే, పిఠాపురం గడ్డపై పవన్ కళ్యాణ్ గెలుపు కోసం అంతా కలిసి పనిచేశామని, కానీ ఇప్పుడు చిన్న చిన్న విషయాలకే ఇలాంటి గొడవలు రావడం కార్యకర్తల్లో ఆందోళన కలిగిస్తోంది. ఒకవైపు రాష్ట్రవ్యాప్తంగా కూటమి పాలన సాగుతుంటే, పిఠాపురంలో మాత్రం నేతల మధ్య ఆధిపత్య పోరు తగ్గడం లేదు. ఫ్లెక్సీ వివాదం సాకుతో బయటపడ్డ ఈ విభేదాలు అధిష్టానం వరకు వెళ్లే అవకాశం ఉంది. ఈ ఘటనపై అటు చంద్రబాబు, ఇటు పవన్ కళ్యాణ్ ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

# వలంటీర్ల వ్యవస్థ ముగింపేనా...

విశాఖపట్టణం, ఏప్రిల్ 22, వాలంటీర్ వ్యవస్థ.. వైసీపీ హయాంలో పెన్షన్ల పంపిణీ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేర్చేందుకు వైసీపీ ఏర్పాటు చేసిన ఔట్ సోర్సింగ్ వ్యవస్థ. ఈ వాలంటీర్ సిస్టమ్‌ను వైసీపీ దుర్వినియోగం చేసిందన్నదానిపైనే ఏపీ ఎన్నికల వేళ పెద్దఎత్తున చర్చ జరిగింది. వాలంటీర్ల సెంట్రిక్‌గానే ఎలక్షన్ ప్రచారం నడిచింది. ఈ నేపథ్యంలో కూటమి వాలంటీర్లపై అప్పట్లోనే సీరియస్ కామెంట్స్ చేసింది. ఇక పవర్‌లోకి వచ్చాక వాలంటీర్ల ముచ్చటే తీయకుండా సున్నితంగా ఆ సిస్టమ్‌కు చెక్ పెట్టగలిగింది.వాలంటీర్ వ్యవస్థను రద్దు చేయాలని అప్పట్లో సర్పంచ్‌లు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కోరగా క్లియర్ కట్ క్లారిటీ ఇచ్చేశారాయన. అసలు వాళ్లు ఉద్యోగంలో ఉంటే రద్దు చేయవచ్చని, కానీ అసలు వ్యవస్థలోనే లేరని చెప్పేశారు. దీంతో కూటమి సర్కార్ వాలంటీర్ వ్యవస్థకు మంగళం పాడినట్లేనని విమర్శించింది వైసీపీ. తాము లక్షల మంది వాలంటీర్లను పెట్టి ప్రజలకు ప్రభుత్వ సేవలను దగ్గర చేస్తే కూటమి సర్కార్ ప్రజలను ఇబ్బంది పెడుతోందని అటాక్ చేసింది. అయితే ఇప్పుడు వైసీపీ కూడా వాలంటీర్ వ్యవస్థపై యూటర్న్ తీసుకుంది. అప్పుడు జరిగిన డ్యామేజ్‌ను కవర్ చేసుకునేందుకు క్యాడర్ మనసు గెలుచుకునేందుకు సరికొత్త స్టేట్‌మెంట్స్‌తో ఇండికేషన్స్ పంపిస్తోంది.గత ఎన్నికల్లో వైసీపీ ఘోర ఓటమికి వాలంటీర్ వ్యవస్థే కారణమని మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ఈ మధ్య కామెంట్స్ చేశారు. పాలనలో ప్రజాప్రతినిధులకు, నాయకులకు ఎటువంటి ప్రాధాన్యం లేకపోవడంతో ప్రజలకు దూరమై, ఓడిపోయామన్నారు. వాలంటీర్ వ్యవస్థతో ప్రజలకు మేలు జరిగి, వైసీపీకి నష్టం జరిగిందన్నారు గుడివాడ. ఈ సమస్యను అధినేత జగన్ కూడా గుర్తించారని, మరోసారి ఇటువంటి పొరపాటు జరక్కుండా చూసుకుంటారని చెప్పారు. 2029 ఎన్నికల తర్వాత మళ్లీ వాలంటీర్ల వ్యవస్థను తీసుకువచ్చే ప్రసక్తే ఉండదని, అధినేత జగన్ కూడా ఈ విషయమై స్పష్టమైన నిర్ణయం తీసుకున్నారని మాజీ మంత్రి తేల్చిచెప్పారు.ఏపీలో 2019 ఎన్నికల తర్వాత అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ ప్రభుత్వం వాలంటీర్ల వ్యవస్థను తీసుకువచ్చింది. ప్రతి 50 ఇళ్లకు ఒక వాలంటీర్‌ను పెట్టి వారి ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు దగ్గరయ్యేలా చేసింది. దీంతో ప్రజలకు వైసీపీ నేతలు, ప్రజాప్రతినిధులకు మధ్య దూరం పెరిగిందన్న అభిప్రాయాలు ఉన్నాయి. వాలంటీర్లకు ప్రాధాన్యం ఇవ్వడంపై వైసీపీ క్యాడర్ హర్ట్ అయిందని పార్టీకి, కార్యకర్తల మధ్య ఎమోషనల్ గ్యాప్ వచ్చిందన్న టాక్ ఉండేది. అందుకే 2019 ఎన్నికలకు ముందు కష్టపడి పనిచేసిన కార్యకర్తలు 2024కు వచ్చేసరికి డీలా పడిపోయారని అంటుంటారు.ఇప్పటివరకు ప్రచారంలో ఉన్న ఈ వాస్తవాలను ఇప్పుడు వైసీపీ కూడా గుర్తించినట్లు కనిపిస్తోంది. దీంతో వాలంటీర్ వ్యవస్థను తెచ్చి మళ్లీ పాత తప్పు చేయకూడదని వైసీపీ డిసైడ్ చేసుకున్నట్లు చెబుతున్నారు. గుడివాడ అమర్‌నాథ్ కామెంట్స్‌ను బట్టి చూస్తే..ఏపీలో వాలంటీర్ వ్యవస్థ పూర్తిగా ముగిసిన అధ్యాయమేనన్న క్లారిటీ వచ్చేసింది. తెరమరుగైన వాలంటీర్ల వ్యవస్థను తిరిగి కొనసాగించే అవసరం, అవకాశమే లేదని వైసీపీ నేతలు కూడా డిసైడ్ కావడంతో వాలంటీర్ వ్యవస్థ చరిత్రగానే మిగిలిపోనుంది. వైసీపీ ఇచ్చిన క్లారిటీతో కూటమికి పాజిటివ్‌గా మారే ఛాన్స్ ఉందంటున్నారు. మళ్లీ పవర్‌లోకి వస్తే వాలంటీర్ వ్యవస్థను తెస్తామని వైసీపీ చెప్తే గనుక అదీ మళ్లీ ఎలక్షన్ ఎజెండాగా మారే అవకాశం ఉంటుంది. వాలంటీర్లు లక్ష మంది వరకు ఉంటారు. పైగా వాలంటీర్ వ్యవస్థ ఉన్నప్పుడు ప్రజలకు నేరుగా సేవలు అందాయన్న అభిప్రాయాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో మళ్లీ వాలంటీర్ వ్యవస్థను తీసుకొస్తామని వైసీపీ చెప్పినా..వాలంటీర్లకు ఎన్నికల ముందు కూటమి ఇచ్చినా హామీలను గుర్తు చేసినా..పొలిటికల్ ఫైట్‌కు దారితీసేది. కానీ వైసీపీనే వాలంటీర్ వ్యవస్థకు మంగళం అని చెప్పేడయం పొలిటికల్ ఇంట్రెస్టింగ్ టాపిక్‌గా మారింది.

# దేవినేని ఉమాకు పదవి ఫిక్స్...

విజయవాడ, ఏప్రిల్ 22, తెలుగుదేశంకూటమి అధికారంలోకి వచ్చి దాదాపు రెండేళ్లు అవుతోంది. కానీ పార్టీ కోసం పనిచేసి, సీట్లు త్యాగం చేసిన నేతలకు మాత్రం ఇంతవరకు న్యాయం జరగలేదు. అటువంటివారు తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారు. ముఖ్యంగా మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తీవ్ర ఆగ్రహంతో ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. తన విషయంలో నాయకత్వం సరైన రీతిలో వ్యవహరించడం లేదని ఆయన తన అనుచరుల వద్ద బాధపడుతున్నారు. ఈ విషయంలో ఒకరిద్దరు నేతలు కలుగజేసుకొని నాయకత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు ప్రచారం సాగుతోంది. దీంతో స్వయంగా సీఎం చంద్రబాబు రంగంలోకి దిగి దేవినేని ఉమామహేశ్వరరావు ను పిలిపించుకున్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీలతో పాటు రాజ్యసభ సభ్యుల ఎంపిక సమయంలో తన పేరు వినిపిస్తుందని.. తరువాత పట్టించుకునే వారు కరువవుతున్నారని.. పార్టీ కోసం త్యాగం చేస్తే తనకు కనీస గుర్తింపు లేకుండా పోతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేసినట్లు సమాచారం. అయితే చంద్రబాబు దేవినేని ఉమామహేశ్వరరావుకు గట్టి హామీ ఇచ్చినట్లు పొలిటికల్ వర్గాల్లో ఒక టాక్ నడుస్తోంది.దేవినేని ఉమామహేశ్వరరావుతెలుగుదేశం పార్టీలో సీనియర్ మోస్ట్ లీడర్. చంద్రబాబుతో పాటు లోకేష్ కు అత్యంత సన్నిహితుడు కూడా. అటువంటి నాయకుడు వారు చెప్పడంతో టికెట్ త్యాగం చేశారు. మొన్నటి ఎన్నికల్లో పోటీ చేసే ఛాన్స్ వదులుకున్నారు. అయితే అధికారంలోకి వచ్చిన మరుక్షణం కీలక పదవి ఇస్తామన్న హామీ రెండేళ్లు అవుతున్న కార్యరూపం దాల్చడం లేదు. అయితే తప్పకుండా తనకు న్యాయం చేస్తారని ఎప్పటికప్పుడు సముదాయించుకుంటూ వస్తున్నారు దేవినేని ఉమామహేశ్వరరావు. జూన్లో నలుగురు రాజ్యసభ సభ్యులు పదవీ విరమణ చేస్తారు. అందులో టిడిపికి చెందిన ఒక్క పదవిని పాత నేతకు కొనసాగిస్తారు.



ఉన్న ఒక్క పదవి కోసం చాలా పోటీ ఉంది. రకరకాల పేర్లు వినిపిస్తున్న తరుణంలో దేవినేని ఉమామహేశ్వరరావు తన బాధను సీనియర్ల వద్ద వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. వారిచ్చిన సమాచారంతో చంద్రబాబు దేవినేని ఉమాతో ప్రత్యేకంగా భేటీ అయినట్లు సమాచారం. 1998లో తన సోదరుడు దేవినేని వెంకటరమణ అకాల మృతితో టీడీపీ బరిలో దిగారు దేవినేని ఉమామహేశ్వరరావు. ఆ ఎన్నికల్లో గెలిచిన ఆయన.. వరుసగా గెలుస్తూ వచ్చారు. తొలుత నందిగామ నుంచి పోటీ చేసిన ఆయన నియోజకవర్గాల పునర్విభజనతో ఆ నియోజకవర్గము కనుమరుగయింది. 2014లో మైలవరం నుంచి పోటీ చేసి గెలిచిన ఉమాకు మంత్రిగా ఛాన్స్ ఇచ్చారు చంద్రబాబు. ఒకవైపు మంత్రిగా ఉంటూనే తెలుగుదేశం పార్టీ వాయిస్ను బలంగా వినిపించారు. 2019 ఎన్నికల్లో ఓడిపోయిన ఆయన పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేస్తూ వచ్చారు. 2024 ఎన్నికల్లో మాత్రం చివరి నిమిషంలో వైసీపీ నుంచి వచ్చిన వసంత కృష్ణ ప్రసాద్ కోసం టికెట్ వదులుకున్నారు. ఒక బలమైన నేత త్యాగానికి ఫలితం లేకుండా పోయిందన్న ఆవేదన దేవినేని ఉమామహేష్ లో కనిపిస్తోంది. వాస్తవానికి చంద్రబాబు తో పాటు లోకేష్ కు అత్యంత సన్నిహితుడు దేవినేని ఉమామహేశ్వరరావు. ఆయనకు టికెట్ దక్కలేదంటే అందరూ ఆశ్చర్యపోయారు. కానీ వారిద్దరూ సముదాయించడంతోనే ఆ టికెట్ వదులుకున్నారు. తనకంటే జూనియర్లకు జిల్లాలో పదవులు లభిస్తే.. తాను మాత్రం రెండేళ్ల పాటు పవర్ పాలిటిక్స్ కు దూరంగా ఉండి పోవాల్సి వచ్చిందన్న అయితే చంద్రబాబు మాత్రం ఈసారి బలమైన హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. తప్పకుండా దేవినేని ఉమామహేశ్వరరావుకు పదవి అని అనుచరులు చెబుతున్నారు. చూడాలి మరి ఏం జరుగుతుందో.

# కమలంలో జోష్...

విజయవాడ, ఏప్రిల్ 22, జనసేన పార్టీని అన్ని రకాలుగా బలోపేతం చేయాలనే యాక్షన్ ప్లాన్‌ను పక్కాగా అమలు చేస్తున్నారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్. ఇప్పటికే చాలా వరకు పార్టీ కమిటీల ఏర్పాటును పూర్తి చేసిన జనసేన చీఫ్, సభ్యత్వ నమోదును స్పీడప్ చేశారు. 20 లక్షల సభ్యత్వాలు టార్గెట్‌గా సుదీర్ఘంగా డ్రైవ్ చేస్తున్నారు. ఇదే కాకుండా పార్టీ వాయిస్‌ను బలంగా వినిపించేందుకు లీడర్లను సిద్ధం చేశారు. ఇందుకోసం ఎంపిక చేసిన అధికార ప్రతినిధులకు శిక్షణ ఇచ్చారు. ఇటీవల జనసేన పార్టీపైనా, పవన్ కల్యాణ్ పైనా వస్తున్న కొన్ని విమర్శలను తిప్పికొట్టడంలో స్పోక్స్ పర్సన్స్ పూర్తి స్థాయిలో సక్సెస్ కావట్లేదన్న భావనతో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కొందరు నేతలు పార్టీ వేదికలపై, టీవీ డిబేట్లు, ప్రెస్‌మీట్లలో వివాదాస్పద వ్యాఖ్యలు చేసి..తలనొప్పులు తెచ్చి పెడుతుండటంతో జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అధికార ప్రతినిధులు పార్టీ వాయిస్‌ను బలంగా వినిపించాలని..అలా అని లైన్ దాటి మాట్లాడొద్దని డైరెక్షన్స్ ఇచ్చారు పవన్.పార్టీ అధికార ప్రతినిధులకు రెండు రోజుల పాటు ట్రైనింగ్ వర్క్‌షాప్ నిర్వహించింది జనసేన. పవన్ కల్యాణ్ ఆదేశాలతో అధికార ప్రతినిధులకు వివిధ అంశాలపై ఈ శిక్షణ తరగతులు పెట్టారు. ముఖ్యంగా మీడియా చర్చల్లో బాధ్యతాయుతంగా, సమర్థంగా పాల్గొనే నైపుణ్యాలను ఈ రెండు రోజుల వారికి శిక్షణ ఇచ్చారు. ఇకపై రెగ్యులర్‌గా వీరంతా పార్టీ వాయిస్‌ను బలంగా వినిపించనున్నారు. ఇటీవలే పార్టీ కార్యవర్గ సమావేశంలో పవన్ కల్యాణ్ నేతల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీలో తాను ఒక్కడినే మాట్లాడాలా? మీరంతా ఉండి ఎందుకు అని ప్రశ్నించడంతో కొందరు ఎమ్మెల్యేలు ఇప్పటికే యాక్టివ్ అయ్యారు. అవసరం అయ్యినప్పుడల్లా మాట్లాడుతున్నారు. అయితే చర్చా వేదికల్లోనూ పార్టీ వాయిస్‌ను వినిపించేలా అధికార ప్రతినిధులకు హితబోధ చేశారు.మాట పదునుగా ఉండాలి. బూతులు మాట్లాడొద్దు. మహిళల జోలికి అసలే వెళ్లొద్దు. వ్యక్తిగత అంశాల ముచ్చటే వద్దు. సబ్జెక్ట్ బేస్డ్‌గా కౌంటర్ ఉండాలి. పిన్ టు పిన్ ఇచ్చిపడేయాలంతే అంటూ స్పోక్స్ పర్సన్స్‌కు జనసేన శిక్షణ కార్యక్రమంలో ట్రైనింగ్ ఇచ్చారు. అనవసర విషయాలను ప్రస్తావించి ఇరకాటంలో పడొద్దని..లైన్ దాటి మాట్లాడితే ప్రజల్లో చులకన అవుతామన్న విషయాన్ని మర్చిపోవద్దన్నారు. అలాగని విపక్షం ఏ విమర్శ చేసినా తమకేం పట్టనట్లు ఉంటే కుదరదని తేల్చి చెప్పారు.అధికార ప్రతినిధులు అంటే పార్టీ తరఫున, అధినేత తరఫున గళం వినిపించే బాధ్యత మీపై ఉందన్న విషయాన్ని మర్చిపోవద్దని గుర్తు చేశారు. ఇలా జనసేన అధికార ప్రతినిధులకు వివిధ అంశాలపై డైరెక్షన్స్ ఇచ్చారు. మీడియా చర్చల్లో బాధ్యతాయుతంగా, సమర్థంగా పాల్గొనేలా స్కిల్స్ పెంచుకోవాలని..పార్టీ భావజాలాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పుకొచ్చారు. ఇలా అధికార ప్రతినిధులకు శిక్షణ ఇచ్చి మరీ జోష్ పెంచడం వెనుక సేనాని వ్యూహం ఏంటన్నది ఆసక్తికరంగా మారింది.

# వైసీపీ కిం కర్తవ్యం

విజయవాడ, ఏప్రిల్ 22, ప్రస్తుతం దేశంలో డీలిమిటేషన్ ప్రక్రియ మీద రాజకీయ చర్చ సాగుతోంది. అధికార ఎన్డీయే తీసుకున్న విధానం పట్ల ఇండియా కూటమిలో తీవ్ర స్థాయిలో అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. అదే సమయంలో దక్షిణాది రాష్ట్రాలు అయితే తమ సీట్లు పెద్ద ఎత్తున తగ్గి రాజకీయంగా అభివృద్ధి పరంగా ఇబ్బంది అవుతుందని కూడా ఆందోళన చెందుతున్నాయి. దక్షిణాదిలోనే ఎక్కువగా ప్రాంతీయ పార్టీలు ఉన్నాయి. అయితే ఇందులో ఇండియా కూటమిలో ఉన్న డీఎంకే లాంటివి పూర్తిగా యాంటీ స్టాండ్ తీసుకుంటే అన్నా డీఎంకే జేడీఎస్, టీడీపీ జనసేన వంటివి జై కొడుతున్నాయి. అయితే చిత్రంగా తటస్థంగా ఉన్న వైసీపీ మాత్రం డీలిమిటేషన్ మీద కేంద్రం అనుసరిస్తున్న విధానానికి అనుకూలంగా స్పందిస్తోంది. అదే సమయంలో తెలంగాణాలో ఉన్న మరో ప్రాంతీయ పార్టీ బీఆర్ఎస్ అయితే బిల్లు స్వరూప స్వభావాలను చూసి మాత్రమే ఏ సంగతీ చెబుతామని అంటోంది: దేశంలో కొత్తగా సీట్లు పెరిగితే మంచిదే కదా ఎంత మంది యువతకు కొత్త వారికి అవకాశాలు వస్తాయని వైసీపీ అంటోంది. అంతే కాదు చిన్న నియోజకవర్గాల వల్ల అభివృద్ధి కూడా సాగుతుందని చెబుతోంది. కేంద్ర ప్రభుత్వం అసెంబ్లీ పార్లమెంట్ సీట్ల పునర్ విభజన చేసే విధానం పట్ల సంతృప్తిగా ఉన్నామని ఆ పార్టీ నేత సజ్జల రామక్రిష్ణారెడ్డి ప్రకటించడం విశేషం. నిజం చెప్పాలీ అంటే ప్రాంతీయ పార్టీల పట్టుని దెబ్బ తీసే విధంగా డీలిమిటేషన్ ప్రక్రియ ఉండబోతోంది అని అంతా అంటున్న నేపథ్యం ఉంది. స్టాలిన్ విజయ్ వంటి ప్రాంతీయ పార్టీల నేతలు వ్యతిరేకిస్తూ వైసీపీ ఓకే చెప్పడమే అసలైన ట్విస్ట్ ఇక బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అయితే డీలిమిటేషన్ మీద ఆచీ తూచీ స్పందించారు. కేంద్రం ప్రవేశపెడుతున్న మహిళా రిజర్వేషన్ బిల్లుకు తాము మద్దతు ఇస్తున్నట్లుగా ప్రకటించిన బీఆర్ఎస్ డీలిమిటేషన్ విషయంలో మాత్రం దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించడం విశేషం. డీలిమిటేషన్ బిల్లులో పేర్కొన్న అంశాలు అన్నీ చూసిన మీదటనే పార్టీ ఒక నిర్ణయం తీసుకుంటుందని కేసీఆర్ చెప్పడం విశేషం. సహేతుకంగా డిమాండ్ఇదిలా ఉంటే ప్రస్తుతం 543 ఎంపీలు దేశంలో ఉంటే సౌత్ స్టేట్స్ నుంచి 24 శాతం మంది ఎంపీల ప్రాతినిధ్యం ఉంది. ఆ శాతం తగ్గకుండా 50 శాతం సీట్లు పెంచాలని బీఆర్ఎస్ కోరుతోంది.

# డీలిమిటేషన్ అధికార కూటమికి బ్రహ్మాస్త్రం

విజయవాడ ఏప్రిల్ 22, డీలిమిటేషన్ దెబ్బ నుంచి తృటిలో వైసీపీ తప్పించుకుంది. పార్లమెంట్ లో ఈ నెల 17న ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు ఓటమి పాలు కావడం వైసీపీకి లోలోపల ఆనందాన్ని ఇచ్చింది అని అంటున్నారు. ఎందుకంటే ఈ బిల్లు కనుక సవ్యంగా పాస్ అయి ఉంటే ఏపీలో తొలి దెబ్బ వైసీపీకే పడేది అని అంటున్నారు. అధికారంలో కూటమి ప్రభుత్వం ఉంది. చంద్రబాబు సీఎం గా ఉన్నారు. ఆయన అపర చాణక్యంతో డీలిమిటేషన్ ప్రక్రియ జరిగింది అంటే వైసీపీ బలమంతా దూది పింజె మాదిరిగా ఎగిరిపోయేదని విశ్లేషణలు ఉన్నాయి. వైసీపీ బలం ఉన్న చోట వీక్ చేస్తూ ఆ పార్టీ పుట్టె ముంచగలిగే విధంగా ఈ డీలిమిటేషన్ అధికార కూటమికి ఒక బ్రహ్మాస్త్రంగా పనిచేసేది అని అంటున్నారు. ముఖ్యంగా రాయలసీమ వైసీపీకి హార్డ్ కోర్ రీజియన్. ఇక్కడ ఫ్యాన్ పార్టీ కకావికలు అయ్యే విధంగా కూటమి భారీ స్కెచ్ రూపొందించింది అన్న వార్తలు కూడా ఆ మధ్య వినిపించాయి. ఆఖరికి వైసీపీ అధినేత జగన్ సొంత నియోజకవర్గం పులివెందుల సైతం రెండు ముక్కలు అయ్యేదని వైసీపీ కుటుంబానికి యాభై ఏళ్ళుగా కంచుకోటగా ఉన్న ప్రాంతం పూర్తిగా కొత్త రూపు సంతరించుకుంటే జగన్ కి పోటీ చేసేందుకు సైతం వేరే నియోజకవర్గం ఎంపిక చేసుకునే పరిస్థితి ఉండేదని కూడా చర్చ సాగింది. అంతే కాదు వైసీపీకి చెందిన దిగ్గజ నేతల స్థావరాలు సైతం డీలిమిటేషన్ ప్రక్రియలో కొట్టుకుని పోయేవని కూడా ప్రచారం సాగింది. అయితే డీలిటేషన్ ప్రక్రియ అన్నదే లేకుండా చివరిలో ఇండియా కూటమి యాంటీ చేసి గండి కొట్టింది. మహిళా బిల్లుని ప్రతిపక్షాలు అడ్డుకున్నాయని డీలిమిటేషన్ కాకుండా చేశారు అని జగన్ భారీ ట్వీట్ చేసి మరీ జాతీయ స్థాయిలో విపక్షాలను విమర్శించినా లోగుట్టు అయితే వైసీపీకి ఈ పరిణామం మహదానందం కలిగించింది అని అంటున్నారు. విపక్షం అంతా ఒక్కటిగా నిలిచి బిల్లుని ఓడించకపోతే ఈపాటికి దేశంలో విపక్షాల భయాలు సందేహాలు ఎలా ఉన్నా ఏపీలో మాత్రం వైసీపీకి అసలుకే ఎసరు వచ్చేసి ఉండేదని అంటున్నారు. దీంతో వైసీపీ నేతలు అంతా ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు అని అంటున్నారు. అయితే కేంద్రంలో మోడీ ప్రభుత్వానికి ఇంకా చేతిలో మూడేళ్ళ పాటు అధికారం ఉంది. దాంతో పాటుగా పట్టుదలకు మారు పేరు అయిన ఆయన మరో రూపంలో కనుక ఈ డీలిమిటేషన్ బిల్లు తీసుకుని వస్తే ఎలా అన్నదే చర్చగా ఉంది. అంతే కాకుండా ఏపీలో టీడీపీ కూటమి ప్రభుత్వంలో బీజేపీ ఉంది. కేంద్రంలో టీడీపీ మంత్రులు ఉన్నారు. కాబట్టి డీలిమిటేషన్ ప్రక్రియ జాతీయ స్థాయిలో నిలిచిపోయినా ఏపీ తెలంగాణా రాష్ట్రాల మేరకు అసెంబ్లీ సీట్ల పెంపుదలకు గట్టిగా పట్టుబట్టి ఒప్పించినట్లు అయితే ఆ రూపంలో అయినా సీట్లు పెరుగుతాయని అంటున్నారు. అదే జరిగితే పులి మీద పుట్ర అన్నట్లు మరో కొత్త ముప్పు వైసీపీకి పొంచి ఉన్నట్లే అని అంటున్నారు. ఏది ఏమైనా ప్రస్తుతానికి మాత్రం వైసీపీకి భారీ రిలాక్స్ అయితే వచ్చిందని అంటున్నారు. మరి ఇంతా చేసి ఎందుకు డీలిమిటేషన్ బిల్లుకు వైసీపీ మద్దతు ఇచ్చింది అంటే అక్కడే ఉంది రాజకీయ మతలబు అని అంటున్నారు. కేంద్రంలోని మోడీ సర్కార్ కి చెడ్డ కాకుండా అక్కడ ఓటేసినా మనసంతా డీలిమిటేషన్ బెంగతోనే నిండిపోయిందని అంటున్నారు. అలా వైసీపీ బెంగ పడిన వేళ కాగల కార్యాన్ని ఇండియా కూటమి తీర్చేసింది అని అంటున్నారు. మొత్తం మీద అయితే రాహుల్ గాంధీకి వైసీపీ థాంక్స్ చెప్పుకోవాలని సోషల్ మీడియా వేదికగా కామెంట్స్ పడుతున్నారు

## పల్లెలకు చేరిన డిజిటల్ సేవల విస్తరణ---



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 22: కేంద్ర ప్రభుత్వం చేపట్టిన డిజిటల్ ఇండియా కార్యక్రమంతో నంద్యాల జిల్లాలో పల్లెలు డిజిటల్ సేవలతో అభివృద్ధి చెందుతున్నాయని బీజేపీ జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు తెలిపారు. జిల్లాలో 363 కామన్ సర్వీస్ సెంటర్ల ఏర్పాటు ద్వారా 800కు పైగా సేవలు గ్రామీణ ప్రజలకు అందుబాటులోకి వచ్చాయని చెప్పారు. గతంలో ఆధార్, బ్యాంకింగ్ సేవల కోసం పట్టణాలకు వెళ్లాల్సి వచ్చేదని, ఇప్పుడు గ్రామాల్లోనే అన్ని సేవలు అందుతున్నాయని వివరించారు. ఈ కేంద్రాల ద్వారా గ్రామీణ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కలుగుతున్నాయని, వీఎల్ఈల ద్వారా అనేక మందికి ఉపాధి లభిస్తున్నదని పేర్కొన్నారు. సీఎస్సీ కేంద్రాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తున్నాయని, ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని మధు కోరారు

## చెత్తపై కట్టుదిట్టం-- తెలుగు పేటలో స్వచ్ఛ డ్రైవ్---



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 22-స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం తెలుగు పేట ప్రాంతంలో మున్సిపల్ కమిషనర్ బి. శేషన్న ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆర్పీలు ఇంటింటికీ తిరిగి చెత్త సేకరణ, తడి?పొడి చెత్త వేరు చేయడం, హోం కంపోస్ట్ విధానం, ప్రజల అభిప్రాయ సేకరణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఇంటి నుండి వచ్చే చెత్తను మున్సిపల్ సిబ్బందికే అందజేయాలని సూచించారు. రోడ్లపై, కాలువల్లో చెత్త వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. శుభ్రమైన పట్టణం కోసం ప్రజల సహకారం అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిటీ మిషన్ మేనేజర్ భాస్కర్ రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ శివప్రసాద్ రెడ్డి, శానిటరీ సెక్రటరీలు, సి.ఓలు, ఆర్పీలు పాల్గొన్నారు.


## హోంగార్డ్స్ సేవలు కీలకం--



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 22: పోలీసు శాఖ ప్రతిష్టను పెంచేలా విధులు నిర్వర్తించాలని సదరన్ రీజియన్ హోంగార్డ్స్ కమాండెంట్ ఎం. మహేష్ కుమార్ సూచించారు. బుధవారం ఆయన, హోంగార్డ్స్ డీఎస్పీ కె.వి.వి.ఎస్.వి. ప్రసాద్‌తో కలిసి నంద్యాల జిల్లా హోంగార్డ్స్ యూనిట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా హోంగార్డ్స్ పరేడ్‌ను పరిశీలించి, గౌరవ వందనం స్వీకరించారు. తదుపరి నిర్వహించిన దర్బార్‌లో మాట్లాడుతూ హోంగార్డ్స్ ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తూ క్రమశిక్షణతో సేవలు అందించాలని సూచించారు. సమాజానికి సమర్థవంతంగా సేవ చేయాలంటే ఆరోగ్యం ముఖ్యమని, రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ డ్రైవింగ్ లైసెన్స్, వాహన బీమా తప్పనిసరిగా కలిగి ఉండాలని తెలిపారు. హోంగార్డులు ప్రస్తావించిన సమస్యలను జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హోంగార్డ్స్ ఇంచార్జ్ ఆర్ఐ విజయ్ నరసింహులు, ఆర్ఎస్ఐ ఉమామహేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహానందిలో గంగా పుష్కరోత్సవం--

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 22-నంద్యాల జిల్లా మహానంది క్షేత్రంలో గురువారం వైశాఖ శుద్ధ సప్తమి సందర్భంగా గంగా పుష్కరోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా గంగాదేవి మహానంది క్షేత్రంలోని నంది తీర్థం (రుద్రగుండం)లో స్వయంగా అవతరించి స్నానం చేసే పవిత్ర దినంగా భావిస్తారు. ఉదయం 6 గంటలకు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్. శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో రాజగోపురం వద్ద గంగాదేవి ఉత్సవమూర్తికి ప్రత్యేక ఉపచార పూజలు నిర్వహించనున్నారు.



అనంతరం వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల మధ్య గంగాదేవిని ఘనంగా స్వాగతించి లోపలి కోనేరుకు తీసుకువెళ్లి విశేష అభిషేకాలు, అలంకార హారతులు సమర్పిస్తారు. తదుపరి గంగా సంకల్పం చేసి గంగాదేవికి స్నానం చేయించడం జరుగుతుంది. అనంతరం భక్తులకు స్నానం చేయడానికి అనుమతి కల్పిస్తారు. పన్నెండు సంవత్సరాలకు ఒకసారి లభించే గంగా పుష్కర స్నాన ఫలితం ఈ రోజు స్నానం ద్వారా లభిస్తుందని విశ్వాసం. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సంకల్ప స్నానం చేసి పుణ్యఫలాన్ని పొందాలని ఆలయ అధికారులు కోరారు.

# జన ఔషధీ కేంద్రం ప్రారంభం---

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 22:- పేద మరియు మధ్యతరగతి ప్రజలకు తక్కువ ధరల్లో నాణ్యమైన మందులు అందించేందుకు నంద్యాల ప్రభుత్వాసుపత్రి ఆవరణలో జన ఔషధీ మెడికల్ స్టోర్ ప్రారంభించారు. రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్, ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కలిసి కేంద్రాన్ని ప్రారంభించారు.



జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధ్యక్షత వహించారు. మంత్రి ఫరూక్ మాట్లాడుతూ, జన ఔషధీ ద్వారా ప్రజలకు చవక ధరల్లో నాణ్యమైన మందులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అవసరమైన అన్ని రకాల మందులు అందించాలని సూచించారు. కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ, రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో జిల్లాలో ఆరోగ్య సేవలు విస్తరిస్తున్నాయని చెప్పారు. ఎంపీ బైరెడ్డి శబరి మాట్లాడుతూ, ఈ కేంద్రం ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. కార్పొరేట్ సంస్థల సహకారంతో కేంద్రం ఏర్పాటైంది. జేఎస్డబ్ల్యూ సిమెంట్ రూ.3,21,779 విలువైన మందులు, పరికరాలు అందించగా, రాంకో సిమెంట్ రూ.3 లక్షలు, రేన్ సిమెంట్ రూ.1 లక్ష, జిల్లా కలెక్టర్ కార్యాలయం రూ.1 లక్ష సహాయం అందించాయి. వ్యాపారవేత్త గోళ్ళ సుదర్శనం రూ.1 లక్ష విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ అధ్యక్షుడు అభిరుచి మదు, రెడ్ క్రాస్ ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ఎనిమిదవ పోషణ పక్వాడ కార్యక్రమం...



విభారె న్యూస్ డోన్ మా ప్రతినిధి:-డోన్ ప్రాజెక్ట్ కొత్తకోట సెక్టార్ గుమ్మకొండ సచివాలయం నందు ఎనిమిదవ పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించబడినది ఈ కార్యక్రమం సిడిపిఓ శంషాద్ బేగం ఆధ్వర్యంలో నిర్వహించబడినది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరు సంవత్సరాల లోపు పిల్లలు శారీరకంగా మానసిక ఎదుగుదలకు ఆటంకంగా మారిన జంక్ ఫుడ్స్ మొబైల్స్ స్క్రీనింగ్ పై తల్లులకు అవగాహన కల్పించారు పౌష్టికాహారం పైన తండ్రులకు కూడా అవగాహన కల్పించారు బాల్యవివాహాలను అరికట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శకుంతల, అరుణ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు అంగన్వాడి కార్యకర్తలు నాగ శ్రీనివాస దేవి, వెంకటేశ్వరమ్మ, ఉషారాణి, విజయలక్ష్మి, రాజేశ్వరి మరియు పిల్లల తల్లులు పాల్గొనడం జరిగింది.

# పోషణ పక్షోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి

**పిల్లల భవిష్యత్తుకు ఉమ్మడి కుటుంబాలే బలమైన పునాది**
**మొదటి 1000 రోజులు అత్యంత కీలకం**
**- తల్లిదండ్రులకు అవగాహన అవసరం**
**ఫోన్లు, టీవీల అతివాడకం పిల్లల అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం**
**కథల ద్వారా పిల్లల్లో నైతిక విలువల పెంపకం అవసరం**
**జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి గణియా**

నంద్యాల, ఏప్రిల్ 22:-పోషణ పక్షోత్సవాలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, ప్రజల్లో ఆరోగ్యం మరియు పోషకాహారంపై విస్తృతమైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. బుధవారం నంద్యాల పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం వెనుకనున్న నివర్తి భవన్‌లో నిర్వహించిన పోషణ పక్షోత్సవాల కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, సమాజంలో మారుతున్న కుటుంబ వ్యవస్థ, పిల్లల పెంపక విధానాలు మరియు ఆధునిక జీవనశైలితో ఏర్పడుతున్న సమస్యలపై పోషణ పక్షోత్సవాల ద్వారా అవగాహన కల్పిస్తున్నామన్నారు. గతంలో పెద్ద సంఖ్యలో ఉన్న ఉమ్మడి కుటుంబాలు ప్రస్తుతం తగ్గిపోవడం, వాటి స్థానంలో చిన్న కుటుంబాలు (న్యూక్లియర్ ఫ్యామిలీస్) పెరగడం వల్ల పిల్లల సంరక్షణలో లోటుపాట్లు ఏర్పడుతున్నాయని తెలిపారు. తల్లిదండ్రులు ఇద్దరూ ఉద్యోగస్తులు కావడం వల్ల పిల్లలను డే కేర్ కేంద్రాలు లేదా ఇతరుల వద్ద ఉంచాల్సిన పరిస్థితులు వస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. పిల్లల అభివృద్ధిలో తొలి 1000 రోజులు అత్యంత కీలకమని స్పష్టం చేస్తూ, గర్భధారణ దశ నుంచి పుట్టిన తరువాత రెండున్నర సంవత్సరాల వరకు తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందన్నారు.



ఈ దశలో తల్లి పాలివ్వడం, ప్రేమతో పెంచడం, పాటలు పాడడం వంటి చర్యలు పిల్లల మానసిక మరియు నరాల అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని వివరించారు. అదేవిధంగా, చిన్నపిల్లలకు ఫోన్లు, టీవీలు అధికంగా ఇవ్వడం వల్ల కంటి సమస్యలు, మాట్లాడే లోపాలు, సామాజిక దూరం, హైపర్ యాక్టివిటీ వంటి సమస్యలు తలెత్తుతున్నాయని హెచ్చరించారు. పిల్లలతో ప్రత్యక్షంగా గడపడం, వారితో సంభాషించడం అత్యంత అవసరమని తల్లిదండ్రులకు సూచించారు. పిల్లలలో మంచి విలువలు పెంపొందించేందుకు కథల ద్వారా బోధన ఎంతో ఉపయోగకరమని పేర్కొంటూ, "సిండ్రెల్లా" కథను ఉదాహరణగా వివరించారు. ఈ కథ ద్వారా దయ, సహనం, మంచితనం వంటి గుణాలను పిల్లలకు సులభంగా అర్థమయ్యేలా చేయవచ్చని చెప్పారు. ఈ సందర్భంగా పిల్లల పెంపకంలో తాతయ్యలు, అమ్మమ్మల పాత్ర అత్యంత ముఖ్యమని గుర్తుచేస్తూ, కుటుంబ సభ్యులందరూ కలిసి పిల్లల భవిష్యత్తు నిర్మాణంలో భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అలాగే, తల్లిదండ్రులు సరైన ఆహారపు అలవాట్లు, ఆరోగ్యకరమైన జీవన విధానంపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఆరోగ్యవంతమైన, విలువలతో కూడిన భవిష్యత్ తరాన్ని తీర్చిదిద్దేందుకు కుటుంబ వ్యవస్థను బలోపేతం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

## జిల్లా లో పరిశ్రమల స్థాపనను వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి**

కర్నూలు, ఏప్రిల్ 22: జిల్లా లో పరిశ్రమల స్థాపనను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో ఎంఓయూలు ఓజబ అయిన మరియు అనుమతి పొందిన ప్రాజెక్టులపై కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలులో ఉన్న వివిధ ప్రాజెక్టుల పురోగతిని కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. ప్రాజెక్టుల వేగవంతమైన అమలు, భూసేకరణ, అవసరమైన అనుమతులు, అలాగే ఇతర సమస్యలపై విస్తృతంగా చర్చించారు. జిల్లాలో 38 పరిశ్రమల ఏర్పాటుకు ఎంవోయూ లు అయ్యాయని, వీటిలో ఇంకా మొదలు పెట్టని పరిశ్రమలను త్వరితగతిన మొదలు పెట్టాలని, అలాగే మొదలు పెట్టిన పరిశ్రమలను వేగంగా పూర్తి చేయాలని, పూర్తి అయిన పరిశ్రమలను త్వరితగతిన ప్రారంభించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అన్ని పరిశ్రమలను నిర్ణీత కాలపరిమితిలో పూర్తి చేయాలని కలెక్టర్ గారు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమావేశంలో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ అశోక్ కుమార్, ఒఖఎఎఅ జోనల్ మేనేజర్ మధు సూదన్ రెడ్డి వీరేంద్ర పాల్గొన్నారు.



## జనగణన శిక్షణను పరిశీలించిన కమిషనర్ శేషన్న--



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 22-నంద్యాల మున్సిపాలిటీ కమిషనర్ బి. శేషన్న బుధవారం ఎస్‌బిఐ కాలనీ లోని రామకృష్ణ పీజీ కళాశాలలో నిర్వహిస్తున్న జనగణన 2027 శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా చార్జ్ ఆఫీసర్‌తో కలిసి శిక్షణ తరగతులను పరిశీలించి, సిబ్బందికి అవసరమైన సూచనలు అందించారు. జనగణనలో ప్రతి కుటుంబం వివరాలు ఖచ్చితంగా నమోదు కావడం అత్యంత ముఖ్యమని కమిషనర్ స్పష్టం చేశారు. సేకరించే సమాచారం భవిష్యత్ ప్రభుత్వ ప్రణాళికలు, సంక్షేమ పథకాల అమలుకు పునాది అవుతుందని పేర్కొన్నారు. శిక్షణ పొందుతున్న సిబ్బంది బాధ్యతతో విధులు నిర్వర్తించాలని, ప్రజలతో సానుకూలంగా వ్యవహరిస్తూ సరైన సమాచారాన్ని సేకరించాలని ఆదేశించారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చార్జ్ ఆఫీసర్, సంబంధిత అధికారులు, శిక్షకులు మరియు శిక్షణార్థులు పాల్గొన్నారు.

## జకాత్ తో త్రీ వీలర్‌కు సహాయం--



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 22-జమాఅతె ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో జకాత్ నిధులతో పేదవారికి ఉపాధి కల్పించే కార్యక్రమంలో భాగంగా సాజిద్ ఖాన్‌కు నూతన చార్జబుల్ ఆటో కోసం లక్ష రూపాయల అడ్వాన్స్ అందజేశారు. మున్సిపల్ ఆఫీసు సమీపంలోని మహేంద్ర షోరూమ్‌లో ఆటో తాళాలు అప్పగించారు. ఈ సందర్భంగా సమద్ మాట్లాడుతూ, సాజిద్ ఖాన్ భవిష్యత్తులో పూర్తిగా ఆటో యజమాని కావడంతో పాటు ఇతరులకు సహాయం చేసే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. జకాత్ ద్వారా పేదవారిని స్వయం ఉపాధి దిశగా నడిపించడం లక్ష్యమన్నారు. ఎక్స్ట్రా ఫిట్టింగ్స్ కోసం షబ్బీర్ రూ.10 వేల సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో హాఫీజ్ షోయబ్ జమాన్, షబ్బీర్ హుసేన్, యూనూస్ తదితరులు పాల్గొన్నారు.

## కాళికాంబ దేవస్థానానికి నూతన పాలక మండలి--

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 22నంద్యాల గాంధీచౌక్ సమీపంలోని శ్రీ కాళికాంబ చంద్రశేఖర స్వామి దేవస్థాన నూతన పాలక మండలి అభినందన సభ బుధవారం వైభవంగా జరిగింది. కార్యక్రమానికి రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ బింగుమళ్ల సుబ్బలక్ష్మయ్యతో పాటు సభ్యులను మంత్రి ఫరూక్ ఘనంగా సన్మానించారు. భక్తులకు మెరుగైన వసతులు కల్పించి, ఆలయ ప్రతిష్టను మరింత పెంచేలా పనిచేయాలని ఆయన సూచించారు. చైర్మన్ సుబ్బలక్ష్మయ్య మాట్లాడుతూ భక్తులకు సులభ దర్శనం కల్పించడమే లక్ష్యంగా పాలక మండలి కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లూరి లక్ష్మయ్య, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, అభిరుచి మధు, ఎన్ఎండి ఫయాజ్, రామచంద్రరావు, జిల్లెల్ల శ్రీరాములు, మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.



## పోషణ పక్షోత్సవాలు విజయవంతం చేయాలి---

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 22:-పోషణ పక్షోత్సవాలను సమర్థవంతంగా నిర్వహించి ప్రజల్లో పోషకాహారం, ఆరోగ్యంపై అవగాహన పెంచాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. బుధవారం నివర్తి భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. పిల్లల అభివృద్ధిలో తొలి 1000 రోజులు కీలకమని, ఈ దశలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఉమ్మడి కుటుంబాలు పిల్లల పెంపకానికి బలమైన పునాదిగా ఉంటాయని చెప్పారు. ఫోన్లు, టీవీల అధిక వాడకం వల్ల పిల్లల్లో కంటి సమస్యలు, మాట్లాడే లోపాలు వస్తాయని హెచ్చరించారు. పిల్లలతో సమయం గడపడం, కథల ద్వారా విలువలు నేర్పడం అవసరమన్నారు. ఆరోగ్యకరమైన ఆహారం, జీవన విధానం పాటిస్తూ, కుటుంబ సభ్యులంతా కలిసి పిల్లల భవిష్యత్తు నిర్మాణంలో భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190